క్లుప్తంగా

వెలిజర్లలో రథోత్సవం



రథయాత్రలో పాల్గొన్న గ్రామస్తులు

షాద్‌నగర్: శ్రీరామ నవమిని పురస్కరించుకొని మండల పరిధిలోని వెలిజర్ల గ్రామంలో శుక్రవారం ఘనంగా రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పురవీధుల గుండా సీతారామ, హనుమాన్ విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాడ్యాల నర్సింహ్మారెడ్డి, జాంగారి జంగయ్య, జాంగారి రవి, కావలి నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి, అనిమి గణేష్‌గౌడ్, రాజు, తుప్పరి శేఖర్, రమేశ్‌గౌడ్, తిరుపతి యాదవ్, ముకుంద గౌడ్, ప్రశాంత్‌రెడ్డి, మట్ట వెంకటేష్‌గౌడ్, చిన్న శివరాజ్‌గౌడ్, బాల నర్సింహ్మ, పెంటయ్య, యాదయ్య, సురేందర్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన తప్పనిసరి

స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జగన్



సూపర్‌మార్కెట్‌లో సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న జగన్

షాద్‌నగర్: ప్రతిఒక్కరూ అగ్నిప్రమాదాల నివారణ పద్ధతులపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జగన్ పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని వివిధ షాపింగ్ మాల్స్, సూపర్‌మార్కెట్లు, పాఠశాలల్లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జగన్ మాట్లాడుతూ షాపింగ్ మాల్స్, సూపర్ మార్కెట్, పాఠశాలల్లో అగ్నిమాపక శాఖ సూచించిన నిబంధనలు విధిగా పాటించాలన్నారు. ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైన అగ్నిప్రమాదాలు జరిగితే వెంటనే తమకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. విద్యుత్ షాక్, షార్ట్ సర్క్యూట్, వంట గ్యాస్‌ల వద్ద తరుచుగా ప్రమాదాలు జరుగుతుంటాయని తెలిపారు. అగ్నిప్రమాదాల నివారణకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వైద్యవృత్తి పవిత్రమైనది

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఎమ్మెల్యే శంకర్‌కు బీపీ చెక్ చేస్తున్న వైద్యులు

కొందుర్గు: ప్రస్తుత సమాజంలో వైద్యవృత్తి పవిత్రమైనదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం కొందుర్గు మండల కేంద్రంలో ఆరోగ్య కేర్ ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదన్నారు. ప్రాణాలను కాపాడే దేవుళ్లు వైద్యులని కొనియాడారు. అలాంటి వైద్యులు కేవలం డబ్బుకే ప్రాధాన్యత ఇవ్వకుండా మానవతా దృక్పథంతో తమ వృత్తికి న్యాయం చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధునాతన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కొత్తూర్ మాజీ జెడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, రామయ్య గౌడ్, యాదయ్య గౌడ్, గోవర్ధన్ గౌడ్, ఆనంద్ కుమార్, శివ శంకర్ గౌడ్, కృష్ణయ్య, కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

నెల్లూర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



ప్రార్థనలు చేస్తున్న జహంగీర్ కుటుంబ సభ్యులు

కొందుర్గు: మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందాలని కొందుర్గు మండలం పుల్ల్సుమామిడి మాజీ సర్పంచ్ శరీఫా బేగమ్, జహంగీర్ దంపతులు శుక్రవారం నెల్లూర్‌లోని రహమతాబాద్ దర్గాను దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వంశీచందర్ రెడ్డి గెలుపొందడంతోపాటు కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టాలని ప్రార్థనలు చేసినట్లు తెలిపారు.

వంతెన నిర్మాణం పూర్తయ్యేనా?

- ఇబ్బందుల్లో మీరాపూర్–కొమరబండ గ్రామస్తులు
- రాకపోకలకు ఆటంకం
- పట్టించుకోని అధికారులు



పొంగిపొర్లుతున్న మీరాపూర్ వాగు (ఫైల్)

షాబాద్: మండల పరిధిలోని మీరాపూర్, నరెడ్లగూడ, కొమరబండ, రేగడిదోస్వాడ, గ్రామాల మధ్య వంతెన నిర్మాణం కలగానే మిగిలిపోయింది. ఐదు గ్రామాల మధ్య ఉన్న కొమరబండ, మీరాపూర్, రేగడిదోస్వాడ, నరెడ్లగూడ వాగుపై వర్షాకాలం వచ్చిందంటే అది పొంగి పోర్లుతుంది. దీంతో కొమరబండ, రేగడిదోస్వాడ, తిర్మలాపూర్, నరెడ్లగూడ, మీరాపూర్, చర్లగూడ గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఈ వాగునుంచి ప్రజలు వివిధ పనులకు పోయి రావాలంటే ఇబ్బందులు తప్పడం లేదు.

10కిలో మీటర్ల మేర ప్రయాణించాల్సిందే..

కొమరబండ, మీరాపూర్, చర్లగూడ, నరెడ్లగూడ, రేగడిదోస్వాడ వాగుపై వంతెన లేకపోవడంతో వివిధ గ్రామాలకు చెందిన గ్రామస్తులు, విద్యార్థులు, వివిధ పనుల నిమిత్తం షాబాద్ మండల కేంద్రానికి వెళ్లాలంటే 10కిలో మీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. దీంతో వాహనదారులకు అదనపు భారంతో పాటు సమయం వృథా అవుతుంది. ఈ క్రమంలో ఐదు గ్రామాల మధ్య వంతెన నిర్మాణం చేపట్టాలని గతంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, అధికారులు చొరవ చూపి వంతెన నిర్మాణం చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎమ్మెల్యే చొరవ చూపాలి..

ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని బ్రిడ్జి నిర్మాణం కోసం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించి వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి. ఇచ్చిన హామీలను ఎన్నికలనంతరం తుంగలో తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వంతెన నిర్మాణం చేపట్టాలి



ప్రజా అవసరాల దృష్ట్యా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్న ప్రభుత్వం వంతెన నిర్మాణం చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుంది. ఎన్నికలప్పుడు మాటలు చెప్పి ఓట్లు వేయించుకునే నాయకులు ఎన్నికల తర్వాత ఆవైపు చూడడం లేదు. ఇప్పటికైనా ఎమ్మెల్యే యాదయ్య, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డిలు చొరవ చూపి వంతెన నిర్మాణం కోసం కృషి చేయాలి.

–చెన్నబాయి, మీరాపూర్, షాబాద్

బ్రిడ్జి పూర్తయితే సమస్య తీరుతుంది



ఎన్నో ఏళ్లుగా ఐదు గ్రామాలకు మధ్య ఉన్న వాగుపై బ్రిడ్జి నిర్మించాలి. బ్రిడ్జి నిర్మాణ పనులు ముమ్మరం చేయాలి. ఈ విషయంలో అధికారులు స్పందించి పనులు త్వరగా పూర్తి చేయిస్తే సమస్య తీరుతుంది. ఆస్పల్లిగూడ, చర్లగూడ, మీరాపూర్, రేగడిదోస్వాడ వాగుపై వంతెన నిర్మాణం పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకుంటా.

–ప్రతాప్‌రెడ్డి, ఎల్గొండగూడ మాజీ సర్పంచ్

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీదే విజయం

మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి



ఇంటింటి ప్రచారంలో బీజేపీ నాయకులు

చేవెళ్ల: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీదే విజయమని మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మండలంలోని కౌకుంట్ల గ్రామంలో శుక్రవారం మండల నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలంతా బీజేపీ వైపు ఉన్నారని చెప్పారు. ఇంటింటి ప్రచారంలో నరేంద్ర మోడీకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాబట్టి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైభవ్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జయసింహరెడ్డి, బొబ్మిలి కుమార్‌గౌడ్, నాందేవ్‌గౌడ్, కరణ్‌జీ, నర్సింలు, నాగార్జున్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

అకాల వర్షం.. పంటనష్టం



ధర్మసాగర్‌లో నేలమట్టమైన బొప్పాయి

- ఏడు ఎకరాల్లో వేసిన బొప్పాయి నేలమట్టం
- రూ. 6లక్షల మేర నష్టం
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకోలు

చేవెళ్ల: అకాల వర్షం..అపార నష్టాన్ని తెచ్చిపెట్టింది. చేవెళ్ల మండలంలోని ధర్మసాగర్ గ్రామానికి చెందిన రైతు గుర్రాల బల్వంత్‌రెడ్డి తనకు ఉన్న 10ఎకరాల్లోని 7ఎకరాల్లో బొప్పాయి తోటను గతేడాది జూన్ నుంచి సాగు చేస్తున్నాడు. ఏడాది కాలంగా పంటను కాపాడుకుంటూ వస్తున్నాడు. ప్రస్తుతం పంట చేతికి వచ్చే దశలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షంతో అపార నష్టం జరిగిందని వాపోయాడు. ఒక్కసారిగా వచ్చిన గాలివానతో కాపు బరువుతో బొప్పాయి చెట్లు ఒక్కసారిగా నెలకొరిగాయి. కాసిన కాయలు అన్ని నేలమట్టం అయ్యాయి. రైతు బల్వంత్‌రెడ్డి ఉదయం పొలానికి వెళ్లి చూసే సరికి బొప్పాయి తోట మొత్తం ఎవరో నరికి వేసినట్లుగా, చెట్లు విరిగి పడి, కాయలు అన్ని కింద ఎండబోసినట్లుగా ఉండడాన్ని గమనించి లబోదిబోమని ఏడవసాగాడు. దీంతో రైతు కళ్ల ముందే చేతికొచ్చిన పంట ఇలా నేలపాలు కావటంతో బోరుమన్నాడు. సుమారు రూ. 6లక్షల మేరకు నష్టం జరిగిందని తెలిపాడు. ఈ విషయంలో ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరుతున్నాడు.

ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

కాంగ్రెస్ నియోజవకర్గం ఇన్‌చార్జి పామెన భీంభరత్



పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

చేవెళ్ల: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌చార్జి పామెన భీంభరత్, నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి చింపుల సత్యనారాయణరెడ్డిలు పేర్కొన్నారు. రేగడిఘనాపూర్ గ్రామంలో శుక్రవారం శ్రీపోచమ్మదేవి, నాగదేవత, గ్రామ నాభిశిల సహిత ధ్వజ స్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామపెద్దలు, గ్రామస్తులు అంతా కలిసి ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి గ్రామంలో ప్రతిష్ఠాపన పూజలు, బోనాల ఉత్సవాలు, పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామదేవతల పూజలు చేయటం అనవాయితీగా వస్తుందన్నారు. ఏళ్లతరబడిగా ఉన్న గ్రామ దేవతల ఆలయాలు, దేవుళ్ల విగ్రహాలను పునఃనిర్మాణాలు, ప్రతిష్ఠలు చేయటం గ్రామాభివృద్ధికి దోహదం చేస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మాజీ సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, నర్సింలు, రాంరెడ్డి, గిరిధర్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డి, మండలంలోని కాంగ్రెస్ నాయకులు ఆగిరెడ్డి, వెంకట్‌రెడ్డి, రాములు, టేకుపల్లి శ్రీనివాస్, పెంటయ్య, ఈదులపల్లి రాములు, రాజేశ్, అంజిరెడ్డి, చంద్రారెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్, పాండు, మాణిక్యం, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పూజలో బీజేపీ నాయకులు..

రేగడిఘనాపూర్ గ్రామంలో జరిగిన పూజలో బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు ఆనంద్‌జిత్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి, ఉమాశంకర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం



పాఠశాలను సందర్శించిన పరిశ్రమ సిబ్బంది

షాద్‌నగర్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఐసెడక్ పరిశ్రమ సెక్రటరీ సూచి అగర్వాల్ పేర్కొన్నారు. శుక్రవారం రాయికల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఐసెడక్ పరిశ్రమ బృందం సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు కావాల్సిన సదుపాయాల గురించి వారు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరిశ్రమ సెక్రటరీ సూచి అగర్వాల్ మాట్లాడుతూ పాఠశాలలో సుమారు రూ.40లక్షలతో మరుగుదొడ్లను నిర్మిస్తామని, సమావేశ మందిరం, హెచ్‌ఎం గది నిర్మించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. విద్యార్థులు చదువుల్లో రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ సిబ్బంది రేణుక, ప్రాజెక్టు మేనేజర్ ఇబ్రహీం, హెచ్‌ఎం జయమ్మ, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కృష్ణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం

కందుకూరు: ఓటు హక్కు వజ్రాయుధమని డీఆర్‌డీఓ శ్రీలత పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశపు హాల్‌లో ఓటు హక్కుపై అధికారులు, సిబ్బంది, అవగాహన కల్పించారు. ఓటు విలువ తెలిసేలా ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా ఓటుహక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడారు. గ్రామాల్లో నిరక్ష్యరాస్యులతో పాటు అందరు ఓటు హక్కును వినియోగించుకునేలా పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాలన్నారు. ఒకే ఓటు చరిత్ర గతినే మారుస్తుందన్నారు. ఎంపీడీఓ సరిత, ఏపీఎం కవిత, మండల సమాఖ్య అధ్యక్షురాలు కె.కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటుతో బుద్ధి చెప్పడం ఖాయం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మహబూబ్‌నగర్ తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు



షాద్‌నగర్: వాహనాల ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పడం ఖాయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి షాద్‌నగర్ నుంచి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వాహనాల ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను సీఎం రేవంత్‌రెడ్డి నెరవేర్చారన్నారు. అధికారం చేపట్టిన మూడు నెలల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పయనింపజేస్తున్నారన్నారు. గత పాలకులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సీఎం రేవంత్‌రెడ్డి సంక్షేమపథకాలు అమలు చేస్తున్నారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యిందన్నారు. బీఆర్ఎస్, బీజేపీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఎంపీ ఎన్నికల్లో చల్లా వంశీచంద్‌రెడ్డి గెలవడం ఖాయమని జోస్యం చెప్పారు. తరలివెళ్లిన వారిలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, కొంకళ్ల చెన్నయ్య, శ్రీకాంత్‌రెడ్డి, బాబర్‌ఖాన్, కృష్ణవేణి, కావలి శ్రీశైలం, అందెమోహన్, బాల్‌రాజ్‌గౌడ్, బస్వం, రాజేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

మహబూబ్‌నగర్ తరలిన కాంగ్రెస్ నాయకులు

కేశంపేట: మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ నుంచి నామినేషన్ వేస్తున్న చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా మండల కేంద్రం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మండల అధ్యక్షుడు గూడ వీరేష్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి ఓటు వేసి చల్లా వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

పార్టీలో చేరిక

మండల పరిధిలోని దేవునిగుడితండా గ్రామ పంచాయతీ నుంచి పలువురు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్త్రీశిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, శ్రీధర్ రెడ్డి, అబ్బి సుందరయ్య, భాస్కర్‌గౌడ్, తైదా పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయం ఖాయం

జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పామెన జ్యోతిభీంభరత్



కార్యాలయం ప్రారంభోత్సవంలో నాయకులు

చేవెళ్ల: రాష్ట్రంలో మాదిరిగానే కేంద్రంలో కూడా కాంగ్రెస్ విజయం ఖాయమని జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పామెన జ్యోతిభీంభరత్ పేర్కొన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ కార్యాలయాన్ని ఆమె నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి చింపుల సత్యనారాయణరెడ్డి, స్థానిక మున్సిపల్, మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజార్టీ సీట్లు కైవసం చేసుకుంటుందని, దేశవ్యాప్తంగా కూడా విజయ కేతనం ఎగురవేయనున్నట్లు చెప్పారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు ఉదయ్‌మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ప్రకాశ్‌గుప్తా, మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మీ, జెడ్పీటీసీ గోవిందమ్మగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్వేత, చంద్రమౌళి, మైనార్టీ నాయకులు ఎజాస్, యాదయ్యగౌడ్, సాత ప్రవీణ్‌కుమార్, పాండురంగారెడ్డి, ప్రవీణ్, కాశెట్టి మోహన్, ప్రసాద్‌రెడ్డి, చిన్నా, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్, రఘునందన్ రెడ్డి, మణికంఠ, రాంపాల్, భూషన్, తదితరులు పాల్గొన్నారు.

‘మనోప్రగతి’ సద్వినియోగం చేసుకోవాలి

ఏపీఎం భగవంతు



మాట్లాడుతున్న భగవంతు

కేశంపేట: బుద్ధిమాంద్యం కలిగిన పిల్లల తల్లిదండ్రులు మనోప్రగతి క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ ఏపీఎం భగవంతు అన్నారు. మండల కేంద్రంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో శుక్రవారం మనోప్రగతి క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బుద్ధిమాంద్యం కలిగిన పిల్లలు వారి తల్లిదండ్రులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగవంతు మాట్లాడుతూ బుద్ధిమాంద్యం ఉన్న వారికి జిల్లా కేంద్రం నుంచి స్పెషలిస్టులు వస్తారన్నారు. వారు చెప్పే సూచనాలు, సలహాలు పాటించడం ద్వారా పిల్లల్లో మార్పువస్తుందని ఆయన తెలిపారు. అనంతరం అర్హులైన వారికి ఉచిత బస్సుపాసులను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెషనల్ స్పీచ్ తెరఫిస్టు సురక్షిత, స్పెషల్ ఎడ్యుకేటర్ కవిత, గీత, సీసీ యాదయ్య, వసంత, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

డీకే అరుణ గెలుపు కోసం కృషి



మాట్లాడుతున్న రవికుమార్

- బీజేపీకే ఎమ్మార్పీఎస్ మద్దతు
- మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి రవికుమార్

కొత్తూరు: లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ గెలుపు కోసం ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పార్లమెంట్ ఇన్‌చార్జి పెంటనోళ్ల రవికుమార్ మాదిగ పిలుపునిచ్చారు. ఇన్ముల్‌నర్వ గ్రామంలోని జేపీ దర్గా ఆవరణలో శుక్రవారం మండల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీరణ కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం అనుకూలంగా ఉన్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో మాదిగ ఉప కులాల అభివృద్ధి జరుగుతుందన్నారు. వర్గీకరణ కోసం మద్దతు ఇస్తున్న బీజేపీ పార్టీకే ఎమ్మార్పీఎస్ మద్దుతు ఉంటుందని ఆయన తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో అశోక్, రామచంద్రయ్య, అనంతయ్య, వినోద్, లక్ష్మయ్య, శ్రీను, రాములు, తదితరులు పాల్గొన్నారు.

‘కొండా’కు మద్దతుగా ప్రచారం



మీర్‌పేటలో పారిశుద్ధ్య కార్మికురాలిని ఓటు అభ్యర్థిస్తున్న శ్రీరాములు యాదవ్, బీజేపీ నాయకులు

- మూడోసారి నరేంద్రమోడీని గెలిపించండి
- అందెల శ్రీరాములు యాదవ్

మీర్‌పేట: చేవెళ్ల పార్లమెంటు బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం మీర్‌పేటలో ప్రచారం చేశారు. ధర్మం కోసం, దేశం కోసం పనిచేస్తున్న నరేంద్రమోడీని మూడోసారి ప్రధాని చేసేందుకు దేశ ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో మీర్‌పేట కార్పొరేషన్‌లో ప్రచారం చేసి ఓటర్లను బీజేపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ దేశాన్ని విభజించి పాలించేందుకు కుట్రలు చేస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉత్తర, దక్షిణ భారతదేశం అంటూ కాంగ్రెస్ విభజన సిద్ధాంతంతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో మోడీకి, చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి భారీ మెజార్టీ ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో బీజేపీ మీర్‌పేట అధ్యక్షుడు పెండ్యాల నర్సింహా, ప్రధాన కార్యదర్శులు గాజుల మధు, సోమేశ్వర్, కార్పొరేటర్లు కీసర గోవర్ధన్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, భిక్షపతిచారి, యాదగిరి యాదవ్, జేడీ కుమార్, గోలీ శ్రీనివాస్, ప్రదీప్, నగేష్, విక్కీ సాగర్, రమేశ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.